

5లో.

**పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి**

- కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

# జర్నలిస్ట్ వార్త


RNI NO:Title-Code:-TELTEL02102

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 1 సంచిక - 287 బుధవారం 13 నవంబర్ 2024 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## గవర్నర్ అనుమతి రాగానే
# కేటీఆర్‌పై చర్యలు

- గవర్నర్ అనుమతి నుంచి తప్పించుకోవడానికే కెటిఆర్ ఢిల్లీలో చక్కర్లు
- కలెక్టర్‌పై దాడి తీవ్రమైన అంశం
- దాడి చేసిన వారిని వదిలిపెట్టం
- హస్తినలో విలేకరులతో సిఎం రేవంత్‌రెడ్డి



2లో.

## అమృత్ టెండర్ల అవినీతిపై
# ఆధారాలున్నాయ్

**అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు - త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్**
**రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి - కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా :ఢిల్లీలో కేటీఆర్**

న్యూఢిల్లీ, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ. 8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో.



## కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భేటి

**రాష్ట్ర విద్యుత్ అంశాలపై డిప్యూటీ సీఎం చర్చ**



న్యూదిల్లీ, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): : దేశ రాజధాని దిల్లీ నగరంలో మంగళవారం కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి అధ్యక్షతన, రాష్ట్రాల, కేంద్రపాలితప్రాంతాల విద్యుత్ శాఖ మంత్రుల సమావేశం జరిగింది. ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్పో సెం టర్‌లో నిర్వహించిన ఈ కార్య క్రమానికి తెలంగాణ రాష్ట్రం తరఫున ఉప ముఖ్య మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా దక్షిణ తెలంగాణ విద్యు త్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషరఫ్ ఫరూఖి, ఐఏఎస్ ఈ సమా వేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లా ల్‌తో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్రానికి సంబంధించిన వివిధ విద్యుత్ సంబంధిత అంశాలను చర్చించారు.

## లగచర్ల ఫార్మా ఘటన
# పోలీసుల అదుపులో 52 మంది

- బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
- దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
- పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
- ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
- రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు



హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): లగచర్ల ఘటనలో 52 మందిని అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఏస్పీ నారాయణరెడ్డి తెలిపారు. అధికారులపై దాడి ఘటనలో కుట్ర కోణంపై విచారణ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులపై దాడి చేసిన వారిలో సురేష్ కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయ కోణంలో కూడా విచారణ చేస్తున్నామని, విచారణలో అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. కాగా, తమ భూములు గుంజుకునే యత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో లగుచర్ల రైతులు తిరగబడ్డారు. ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు. దీంతో అర్ధరాత్రి నుంచే పోలీసు బలగాలు భారీ ఎత్తున లగచర్లను చుట్టుముట్టాయి. కరెంటు తీసేసి ప్రతి ఇంటిని జల్లడపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న రిపోర్టర్లు, ఫొటోగ్రాఫర్లను అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటూ చేస్తూ ఎవరిని అనుతించడం లేదు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు.

కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అర్ధరాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలు పని చేయడం లేదు. నియోజకవర్గంలోని గిరిజన తండాలు పోలీసుల చక్రబంధంలో విలవిల్లాడుతున్నాయి. మీడియాపై కూడా అంక్షలు విధించారు. అసలు కొడంగల్‌లో ఏం జరుగుతుందోనని లంబాడి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫార్మా క్లస్టర్లు వ్యతిరేకిస్తే ఇంత దారుణమా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2లో.

## నాసిరకం, నకిలీ మెడిసిన్
# తయారీపై నజర్

**కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ**
**అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**ఆదేశించిన మంత్రి దామోదర**



హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. మిగతాది 2లో...






## ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో ముగిసిన విచారణ... తీర్పు రిజర్వ్

- సింగిల్ బెంచ్ తీర్పుపై అప్పీల్‌కు వెళ్లిన అసెంబ్లీ కార్యదర్శి
- అప్పీల్ చేసే అర్హత లేదన్న బీఆర్ఎస్ తరపు న్యాయవాది
- వాదనలు ముగిసినట్లు వెల్లడించిన సీజే ధర్మాసనం

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసుపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఈ కేసులో తీర్పును హైకోర్టు ధర్మాసనం రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై సింగిల్ బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదని వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ విచారణకు అర్హత లేనిదని హైకోర్టుకు తెలిపారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సిందేనన్నారు. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం... విచారణ ముగిసిందని తెలిపింది.

కాగా, ఫిరాయింపులకు పాల్పడిన




ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు బెంచ్ తీర్పుపై అసెంబ్లీ కార్యదర్శి అప్పీల్‌కు వెళ్లారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకముందే హైకోర్టు జోక్యం తగదని అప్పీల్ చేశారు.

# లగచర్ల ఫార్మా ఘటన పోలీసుల అదుపులో 52 మంది

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు. రైతలంతా లగచర్లలో మీ కోసం వేచి చూస్తున్నారని చెప్పారు. దీంతో జిల్లా కలెక్టర్‌తోపాటు ఇతర ఉన్నతాధికారులు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న లగచర్లకు వెళ్లారు. స్థానిక రామాలయం వద్ద రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడుతున్నారు. అదే సమయంలో దాదాపు 20 నుంచి 30 మంది జిల్లా కలెక్టర్ వైపు దూసుకు వచ్చారు. ఈ విషయాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే అప్రమత్తమయ్యారు. దీంతో ప్రతీక్ జైన్‌ను.. ఆయన కారు వద్దకు తీసుకు వెళ్లారు. ఇక అదే సమయంలో ఇతర ఉన్నతాధికారులపై దాడి చేసేందుకు వారు ముందుకు కదిలారు. వారిని సైతం జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. ఇంతలో వ్యక్తిగత సిబ్బంది.. వెంటనే జిల్లా కలెక్టర్‌ను కారులో ఎక్కించారు. అదే సమయంలో ఆ కారుపై రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు వెనుక అద్దాలు పగిలిపోయాయి. అయితే అడిషనల్ జిల్లా కలెక్టర్ లింగ్యా నాయక్‌తోపాటు స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డిపై తీవ్రంగా దాడి చేశారు. ఈ ఘటనలో వారు తీవ్రంగా గాయపడ్డారు. వారు దాడి నుంచి తప్పించుకోనేందుకు పంట చేలోకి పారిపోయారు. ఇంతలో సమాచారం అందడంతో.. లగచర్లకు పోలీసులు వచ్చారు. దీంతో ఈ ఇద్దరు ఉన్నతాధికారులను పోలీసులు రక్షించారు. మరోవైపు జిల్లా ఉన్నతాధికారులపై దాడి ఘటన నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన బాట చేపట్టారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై నజర్

**(మొదటి పేజి తరువాయి)**

ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ పక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు.ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు.2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు.ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు.డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు.సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి.రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# 8 మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాలు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త):

రాష్ట్రంలో ఎనిమిది వ్యవసాయ మార్కెట్ కమిటీలకు కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లా మద్నూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా జి.సౌజన్య, వైస్ చైర్ పర్సన్‌గా హెూన్నపవర్ పరమేశ్‌ను ప్రభుత్వం నియమించింది. హుజూరాబాద్ అగ్రికల్చర్ మా ర్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా గూడూరి రాజేశ్వరిని, వైస్ చైర్ పర్సన్‌గా నామ్‌పెల్లి తిరుపతిని నియమించారు. కమలాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా తోటమ్ ఝాన్సీ రాణిని, వైస్ చైర్ పర్సన్‌గా దేశిని ఐలయ్యను, జైనూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా కూడమేథ విశ్వనాథ రావు, వైస్ చైర్ పర్సన్ గా బానోత్ జాయివంత్‌ను, కొడకండ్ల మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా నల్ల అండాలు, వైస్ చైర్ పర్సన్ గా దేశగాని నాగరాజుని నియమించారు.

అలాగే పాలకుర్తి మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా లావుడ్య మంజుల, వైస్ చైర్ పర్సన్‌గా ఏనుముల మల్లారెడ్డిని, హైదరాబాద్ మార్కెట్ కమిటీకి చైర్ పర్సన్‌గా చెకోలేకర్ లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ గా కోట్ల శ్రీనివాస్‌ని నియమించారు. మెట్‌పల్లి మార్కెట్ కమిటీకి చైర్‌పర్సన్‌గా కూన గోవర్ధన్, వైస్ చైర్ పర్సన్‌గా తిప్పిరెడ్డి అంజి రెడ్డిని నియమించారు. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 113 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

**(మొదటి పేజి తరువాయి)**

అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు. మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. నలుగురు బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎలకు నోటీసులు

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ కేసుకు సంబంధించి బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంఎల్ఎలు నలుగురికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ ఎంఎల్ఎలు కూడా నోటీసులు అందుకున్నట్లు సమాచారం. ఫోరెన్సిక్ రిపోర్ట్‌లో లభించిన క్లూస్ ద్వారా వీరికి నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి కెటిఆర్ ఢిల్లీ పర్యటనలో ఉండగా రాష్ట్రంలో చోటు చేసుకున్న ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.ఎప్పుడు ఎవరికి నోటీసులు వస్తాయోనని బిఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. అమృత్ టెండర్లలో తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీ అవినీతికి పాల్పడిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడానికి కెటిఆర్ ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర మంత్రులను కలిసి తెలంగాణ సర్కార్‌పై ఫిర్యాదు చేయనున్నారు. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నింది తుడిగా పోలీసులు పేర్కొన్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికాకు పారిపోయిన సంగతి తెలిసిందే. అమెరికా టూర్‌లో ఉన్నానని, ఇండి యాకు తిరిగి వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని ప్రభాకర్ రెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే, నెలలు గడిచినా ఆయన తిరిగి రాకపోవడంతో ప్రభాకర్ రావును భారత్ కు రప్పించడంపై పోలీసులు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అయితే ప్రభాకర్ రావుకు తాజాగా అమెరికా గ్రీన్ కార్డ్ వచ్చిందని, ఇప్పట్లో ఆయన భారత్ కు వచ్చే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సందర్భంగా అప్పటి ప్రతిపక్షాలకు సంబంధించిన డబ్బును సీజ్ చేసే విషయంలో ఇప్పుడు అరెస్టు అయిన పోలీసుల పాత్ర ఉంది.వీటితోపాటు అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీస్ వాహనాల్లో డబ్బులు సైతం వెళ్ళినట్లు చార్జిషీట్లోనూ దర్యాప్తు అధికారులు వెల్లడించారు. అయితే ఇప్పుడు నోటీసులు అందుకున్న మాజీ ఎమ్మెల్యేలే పోలీసుల సహాయంతో డబ్బుల సంచులను ఎన్నికలకు తరలించినట్టు పోలీసులకు ఆధారాలు లభ్యమయ్యాయి. దీంతో వీరి స్టేట్‌మెంట్ రికార్డ్ తోపాటు వీరి పాత్ర పైనా పోలీసులు విచారించాల్సిన ఉంది. అందులో భాగంగానే వీరికి నోటీసులు జారీ చేసినట్టు సమాచారం.

# ప్రజాభవన్‌లో జూనియర్ లెక్చరర్ల ధర్నా..




హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): తమకు అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇవ్వండని జూనియర్ లెక్చరర్లు ఆందోళనకు దిగారు. హైదరాబాద్ బేగంపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో జూనియర్ లెక్షరర్ల అభ్యర్థులు సోమవారం ధర్నా చేపట్టారు. 1392 మంది టిజిపిఎస్‌సి జూనియర్ లెక్షరర్స్ అభ్యర్థులకు వెంటనే అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని ప్లకార్డులు పట్టుకుని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా, తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1392 జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి గతేడాది సెప్టెంబర్ 12 నుంచి అక్టోబర్ 3 వరకు వివిధ తేదీల్లో కంప్యూటర్ ఆధారితంగా ఈ పరీక్షలు నిర్వహించారు. అనంతరం జులై నెలలో ఈ పరీక్షలో అభ్యర్థులు సాధించిన మార్కుల ఆధారంగా జనరల్ ర్యాంకుల జాబితాను సబ్జెక్టుల వారీగా టిజిపిఎస్‌సి విడుదల చేసింది. మరోవైపు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థులను 1:2 నిష్పత్తిలో పిడబ్లూడి అభ్యర్థులకు 1:5 నిష్పత్తిలో జాబితాను విడుదల చేసి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేసింది. ఈ క్రమంలో గత అక్టోబర్‌లో ఫైనల్ ఫలితాలను ప్రకటించిన విషయం విదితమే.

# గవర్నర్ అనుమతి రాగానే కేటీఆర్‌పై చర్యలు: సీఎం రేవంత్‌రెడ్డి

**(మొదటి పేజి తరువాయి)**

భాజపా-భారాస చీకటి బంధం బయటపడుతుందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు."అమృత్ టెండర్లపై భారాస చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. రెడ్డి పేరు మీద ఉన్న వారంతా నా బంధువులు కాదు. సృజన్ రెడ్డి భారాస మాజీ ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డి అల్లుడే. భారాస హయాంలో సృజన్ రెడ్డికి రూ.వేల కోట్ల పనులు కేటాయించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరగలేదని ఉపేందర్ రెడ్డే చెప్పారు. ఈ టెండర్ల గురించి ఇష్టమొచ్చిన చోట మొరపెట్టుకో కేటీఆర్. కోర్టుల్లో కేసులు వేస్తామన్నా.. వేసుకోండి" అని రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి విషయంలో తాను పోటీపడేది పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌లతో కాదని, న్యూయార్క్ సిటీ, సియోల్ వంటి నగరాలతోనే పోటీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇంటర్వ్యూలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడేలా ముందుకు సాగుతున్నామన్నారు. బెంగళూరు, ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై నగరాలతో పోటీ పడితే మజా ఉండనే ఉండదన్నారు. ప్రస్తుతం ప్రపంచం కుగ్రామంగా మారిపోయిందని, కాబట్టి ప్రపంచ నగరాలతో పోటీ పడాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో అదానీ పెట్టుబడులు పెడితే... అభివృద్ధి చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ఇతరుల చేతుల్లో ఉన్న వాటిని లాక్కొని అదానీకి ఇవ్వాలని తమకు లేదన్నారు. అదే బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉన్న తేడా అన్నారు.ఎన్నికలకు ముందు సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చారని, వాటిని క్రమంగా అమలు చేస్తున్నామన్నారు. తాను ఏడో గ్యారెంటీగా డెమోక్రసీని తిరిగి తెస్తానని ప్రజలకు హామీ ఇచ్చానన్నారు. అందుకే కేసీఆర్ మూసేసిన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌ను తాను తెరిచానన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కూడా అక్కడకు వచ్చి ధర్నా చేసేందుకు అవకాశం ఇచ్చానన్నారు.

2004-2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో గుజరాత్ మోడల్ ప్రచారం కోసం కేంద్రం తరపున పూర్తి సహకారం అందించారని, అందుకే ఆరోజు సీఎంగా ఉన్న మోదీ గుజరాత్‌ను అభివృద్ధి చేసుకోగలిగారన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా అలాగే వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేస్తామని చెబుతున్నారని, మరి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాలు లేకుండా ఎలా చేయగలుగుతారని ప్రశ్నించారు.

సౌత్ నార్త్ ఎందుకు అనడం లేదు?

మీడియా ప్రతినిధి 'నార్త్, సౌత్' అంటూ ఓ ప్రశ్న వేయగా... మీ ప్రశ్నలో వివక్ష ఉందని, 'నార్త్ సౌత్' కాదు... 'సౌత్ నార్త్' అని ఎందుకు అనడం లేదన్నారు. దానికి మీడియా ప్రతినిధి, ఓకే 'సౌత్ నార్త్' అని కరెక్ట్ చేసుకున్నారు. తెలంగాణ రూపాయి కేంద్రానికి ఇస్తే తమకు 40 పైసలు మాత్రమే వస్తున్నాయన్నారు. అదే బిహార్‌కు రూ.7, యూపీకి రూ.2కు పైగా పోతోందన్నారు. జనాభా ప్రాతిపదికన నిధులు వస్తున్నాయన్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై మౌనంగా ఎందుకు ఉండాలని ప్రశ్నించారు.

# రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు త్వరగా ఇవ్వాలి

**- డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం - డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**వరంగల్ బ్యూరో, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి, రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు



లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ గారిని ఆదేశించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ అర్ధ సంవత్సరం ముగింపు దశకు వస్తున్నందున నిబంధనల ప్రకారం రికవరీ చేసి, ప్రతి బ్రాంచి 5 శాతం లోపు ఎన్ పి ఏ ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్దేశించిన రభి పంట రుణాలను విడుదల చేయాలని, పిఎసిఎస్ ల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా, రైతులకు తగిన ఏర్పాట్లు చేసేలా చూసుకోవాలన్నారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి, రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. లోన్ రికవరీ, పాలసీ మార్గదర్శకాలపై, డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డిసిసిబి బ్యాంకు నుండి 5 లక్షల ఋణము పొంది చనిపోయిన ఒంటిమామిడిపల్లికి సంబందించిన రైతు మజ్జిగ వెంకటనారాయణ కుటుంబానికి వచ్చిన ఇన్సూరెన్సు మొత్తమును వారి కుటుంబానికి చైర్మన్ రవీందర్ రావు అందించారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జిఏం ఉషా, డీజీఎం అశోక్, ఏజిఎంలు మధు, గొట్టం ప్రవంతి, కృష్ణ మోహన్, గంప శ్రవంతి, బోడ రాజు, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# లాంచనంగా తెలుగు యువత సభ్యత్వ నమోదు ప్రారంభం

**- సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలి**
**- పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ వాసిరెడ్డి రామనాధం**



ఖమ్మం, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డా: వాసిరెడ్డి రామనాధం సొంత గ్రామం అలీనగరంలో మండల పార్టీ నాయకులు మార్నీడి పుల్లారావుతో కలసి ముఖ్య నాయకుల సమక్షంలో సభ్యత్వ నమ్మెదు కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రామనాధం మాట్లాడుతూ సభ్యత్వ నమ్మెదు కార్యక్రమాన్ని గ్రామ పరిధిలో వేగవంతం చేయలన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చెయ్యాలని కోరారు. తనను జిల్లా కన్వీనర్ గా నియమించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయ్యాల్సిన అవసరం వుందన్నారు. మండల పార్టీ నాయకులు మార్నీడి పుల్లారావు మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ పునర్వైభవానికి సభ్యత్వ నమ్మెదు నాంది కావాలని ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం 2025 తెలంగాణలో రాజకీయ సమీకరణలు మారబోతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అల్లినాగరం తెలుగుదేశం గ్రామ శాఖ మధినేని ప్రసాద్, తెలుగు రైతు నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, పటిబండ్ల రఘు, మార్నీడి వెంకట్రావు, అవుల పేదరాజు, కుంట ముక్కుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**- తెలుగు రాష్ట్రాల ఇన్చార్జి తేళ్ళూరి చిన్నఏసు**

తల్లాడ, నవంబర్ 12,(జర్నలిస్టు వార్త): ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడిన అంబేద్కర్ భవనంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారులను హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇశ్నపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి హ్యూమన్ రైట్స్ తెలుగు రాష్ట్రాల ఇంచార్జి చిన్నఏసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమం కోసం ఎంతో కష్టపడ్డా ఉద్యమకారులను



తెలంగాణ ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చిన తర్వాత పట్టించుకోకపోవడం ఎంతో బాధాకరం అన్నారు. కాబట్టి ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులు పట్టించుకుని వారి యొక్క డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. అనంతరం సన్మాన గ్రహీత ఆశీర్వాదం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి, ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలు ముందుగా ఉద్యమకారులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు తేలపుట్ట నారాయణ, ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మేడి బసవయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల మహిళా అధ్యక్షురాలు గొల్ల మండల పద్మ, టీజేఎం యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఉపాధ్యక్షులు నారపోగు ప్రసాద్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల కార్యదర్శి ఎక్కిరాల బాబురావు, ఆ సంఘ సహాయ కార్యదర్శి తేలపుట్ట ఆధాం, ప్రముఖ తెలుగు దినపత్రికల పాత్రికేయులు మేడి యాకోబు, అద్దంకి సురేష్, అద్దంకి ప్రసాద్, గొడ్ల నరసింహారావు, శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి స్పెషల్ క్లాస్సెస్ తప్పకుండా నిర్వహించాలి

**- జిల్లా ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ**



చెన్నారావుపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): జిల్లా ఆకాడమిక్ మోనిటరింగ్. ఆఫీసర్ ఉండ్రాతి సుజన్ తేజ మండలంలోని మోడల్ స్కూల్ కె.జి.బి.వి.పాఠశాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఉపాద్యాయుల హాజరు పట్టిక, టీచర్ డైరీలు, విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. మ్యాథ్స్ మాక్ టెస్ట్ రిపోర్ట్స్ ను పరిశీలించారు. డిసెంబర్ లో జరిగే మ్యాథ్స్ పరీక్షకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఉపాద్యాయులుకు సూచించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్సెస్ విధిగా నిర్వహించాలని తెలిపారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రతి పాఠశాలలో లైబ్రరీ పీరియడ్ ను కేటాహించి, విద్యార్థులలో పఠన శక్తిని పెంపొందించాలని తెలిపారు. పాఠశాలలో ఫార్మటివ్, సమ్మేటివ్ మార్కుల రికార్డ్స్ ను పరిశీలించి, త్వరగా మార్కులను ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, స్పెషల్ ఆఫీసర్ ఎం. జ్యోతి, ఉపాద్యాయులు జ్యోతి, పల్లవి, సంధ్యారాణి, దేవిక, తేజస్విని, స్వప్న, సుజాత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్**

**ఐనవోలు, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త):** లగచెర్లలో జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐనవోలు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ కె. విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, తహశీల్దారులపై దాడులకు పాల్పడిన దుండగులను గుర్తించి, రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని తెలంగాణ తహశీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ తహసీల్దార్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ అధికారులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి



సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్-నాన్ గెజిటెడ్ అసోసియేషన్ (ట్రెంగ) హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య మాట్లాడుతూ ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్థితి నెలకొందంటే, చిన్న స్థాయి ఉద్యోగుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై ఉన్నత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కె. అనిల్ కుమార్, మండల గిర్దావర్ ఆర్ రాణి, అదనపు గిర్దావర్ ఎం. మల్లయ్య, జూనియర్ సహాయకులు బి. రమేష్, ఎండీ మొహినొద్దీన్, జె. విజయ, బి. జయశ్రీ, ఎం సాంబరాజు, ధరణి ఆపరేటర్ ఎం. సత్య, చైన్ మెన్ జి. ఐలయ్య, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కే దిక్కులేదు మా పరిస్థితి ఏంటి?

**- నల్ల బ్యాడ్జీలతో చిన్నస్థాయి ఉద్యోగుల నిరసన**





వరంగల్ బ్యూరో, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వికారాబాద్ జిల్లా కొడంగల్ లగచెర్ల గ్రామంలో కలెక్టర్ ప్రతీక జైన్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్ పై జరిగిన దాడికి మంగళవారం చిన్న స్థాయి ఉద్యోగులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట తహశీల్దార్ కార్యాలయము ఆవరణలో తహశీల్దార్ పి.ఎస్. ఫణి కుమార్ ఆధ్వర్యంలో బోజన విరామ సమయములో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, దాడికి పాల్పడిన బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికే భద్రత లేని పరిస్తితి నెలకొందంటే చిన్నస్థాయి ఉద్యోగుల పరిస్తితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై ఉన్నత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో నాయబ్ తహశీల్దార్ గూడూరు రజని, సీనియర్ సహాయకులు కొండమల్ల రవి, మండల గిర్దావర్ మహమ్మద్ రషీద్, అదనపు గిర్దావర్ భూక్య మమత, జూనియర్ సహాయకులు మహమ్మద్ అంజద్ ఖాన్, డ్యాగల రాజు, కోరే శోభారాణి, రికార్డు సహాయకులు చాగంటి శివకోటి, పడిదం శ్రీనువాస్ చైన్మెన్ మెర్గు మొగిలి, ఆఫీసు సబ్- ఆర్డినేట్ డ్యాగల నర్సయ్య, టైపిస్ట్ సామ్రాట్, క్రాంతి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# త్వరలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు..

**-ప్రణాళికల రూపకల్పనకు మంత్రి తుమ్మల ఆదేశాలు**

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): త్వరలో వ్యవసాయ యాంత్రికరణ పథకాన్ని పునరుద్దరించడానికి కావాల్సిన నిధులు, పథకం అమలు తీరుతెన్నులపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమీక్షించారు.
మంగళవారం వ్యవసాయ కార్యదర్శి రఘునందన రావుతో, వ్యవసాయ డైరెక్టర్ గోపితో సహకార సంస్థలప్రతినిధులతో సమావేశం నిర్వహి ంచారు. మంత్రి ఆదేశాలతో ఈ యాసంగి నుంచి రైతులకు అవసరమైన పనిముట్లు, యంత్రాలను సబ్సిడీపై సరఫరా చేయడానికి, ప్రణాళిక సిద్దం చేశామని, అందులో భాగంగా జిల్లాల వారీగా ఎక్కువ డిమాండ్ ఉన్న పనిముట్లను, యంత్ర పరికరాల జాబితా సిద్దం చేసినట్లు డైరెక్టర్, వ్యవసాయశాఖ గోపి తెలిపారు. అంతేకాకుండా మంత్రి ఆదేశాల మేరకు త్వరలోనే పనిముట్ల తయారీ సంస్థల సహకారంతో మార్కెట్లలో కొత్తగా వొచ్చిన పరికరాలపై రైతులలో అవగాహన పెంపొందించే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా యంత్రాంగం ప్రదర్శనకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రోటవేటర్స్, ఎంబి నాగళ్ళు, కల్టివేటర్స్, తైవాన్ స్ప్రేయర్లు, బేలర్స్, పవర్ వీడర్స్, మొక్కజొన్న వొలుచు యంత్రాలు, ట్రాక్టర్లు,



కిసాన్ డ్రోన్లు తదితర వాటిని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై మంత్రి తుమ్మల స్పందిస్తూ, గత 5 సంవత్సరాల నుంచి వ్యవసాయ యాంత్రికరణ పథకానికి, కేంద్ర ప్రభుత్వం తమ వాటా నిధులు విడుదల చేస్తున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో, కేంద్రం తమ వాటా నిధులను విడుదల చేయడం నిలిపివేసిందని తెలిపారు. గతంలో ఇచ్చిన నిధులను కూడా తిరిగి తీసుకోవడంతో రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.
అంతేకాకుండా గత ఐదేళ్ల నుంచి రైతులకు దీనికి సంబంధించి ఎటువంటి అవగాహన లేకపోవడంతో, ఎగ్జిబిషన్లను ప్రభావవంతంగా నిర్వహించాలని, ఎగ్జిబిషన్ ఏర్పాటుకు కావాల్సిన నిధులు కూడా సమకూర్చు కోవాలని, అలాగే సంబంధిత మంత్రి, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి రైతులందరికీ సౌకర్యంగా ఉండేలా జిల్లా స్థాయిలో స్థలాన్ని ఎంపిక చేసుకోవాలని సూచించారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆములయ్యే వరకు ఉద్యోగ నియామకాలు ఆపివేయాలి



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు ఆపివేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి పక్క రాష్ట్రంగా ఉన్న కర్ణాటక రాష్ట్రం కూడా ఇటీవల ఆ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి, ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ఉద్యోగ నియమాపకాలం నిలిపివేస్తామని తీర్మానం చేశారు. కర్ణాటక రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి, లేని పక్షంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాదులో సమావేశమై ముఖ్యమంత్రి చర్యలను ఖండిస్తామని స్పష్టం చేశారు. మాదిగలకు న్యాయం జరిగేంత వరకు పెద్ద ఎత్తున ప్రజాసామిక ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్షులు కంజర్ల మహేష్, జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, వర్ధన్నపేట పట్టణ నాయకులు చింత మురళి, వర్ధన్నపేట మండల కన్వీనర్ మంద అమరేందర్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులు



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ కట్రియాల గ్రామ శివారులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మంగళవారం సమాచారం తెలుసుకున్న శ్రీనివాస్ కుమారుడు సుంకరి ప్రశాంత్ బాల్యమిత్రులు ఆసుపత్రిని ఆశ్రయించి, స్నేహితుని తండ్రి శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్నేహితుడు సుంకరి ప్రశాంత్ తండ్రి చికిత్స కోసం 25000 వేల రూపాయల ఆర్థిక సహాయం మిత్రుని కుటుంబ సభ్యులకు అందించారు. ఆ కుటుంబ సభ్యులు ఆపద సమయంలో ఉన్నప్పుడు స్నేహితులు తమ వంతు ఆర్థిక సహాయం అందించడంతో గర్వించదగ్గ విషయం. సహాయం అందించిన వారిలో సుంకరి నాగరాజు, బొమ్మర బోయిన బాలకృష్ణ, ఎలుక రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన తూల్ల నిధిలా నేహా

## - అల్ఫోర్స్ విద్యార్థికి పలువురి అభినందనలు



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తూల్ల నిధిలా నేహా వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, గోల్డ్ మెడల్ సాధించింది. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాల యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం 5వ, తరగతి చదువుతున్న తూల్ల నిధిలా నేహా అనే విద్యార్థిని గోవాలోని కరస్వడా పెడ్డెమ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వరల్డ్ పునాకొషి షాటోఖాన్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 7 నుండి 10వ, తేదీ వరకు నిర్వహించిన 14వ ఎఫ్ ఎస్ కె ఏ వరల్డ్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో అండర్-9 విభాగంలో బంగారు పతకాన్ని సాధించిందని తెలిపారు. గ్రాండ్ మాస్టర్ హన్షి కెవిన్ పునాకొషి,టోర్నమెంట్ ప్రెసిడెంట్ హన్షి హసన్ ఎం ఇస్మాయిల్, టోర్నమెంట్ డైరెక్టర్ హన్షి జోస్ చాగస్, టోర్నమెంట్ కో ఆర్డినేటర్ సెన్సీ సునీల్ చౌహాన్ చేతుల మీదుగా నిధిలా నేహా కు గోల్డ్ మెడల్ అందజేశారు. వరల్డ్ కప్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని నిధిలా నేహాకు పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులు, అభినందనలు తెలిపారు.

# పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం రామవరం గ్రామంలో పశు గణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ధమ్మన్నపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం రాజేందర్ నాయక్ ప్రారంభించారు. హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుడుతాయని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరానికి తరలించిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 58 పశువులు రాగా, 28 ఎదకు రాని, 26 దూడలకు నట్టల నివారణ మందులు, 4 గెదేలకు కృత్రిమ గర్భధారణ, 13 గర్భకోశ వ్యాధులకు చికిత్స చేసినట్లు తెలిపారు. గాలికుంటు వ్యాది నివారణ టీకాలు పశువులకు వేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో గ్రామంలోని పాడి రైతులు, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లంద వ్యవసాయ మార్కెట్

# పాలకవర్గం ప్రమాణ స్వీకారం

## - హాజరుకానున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మంగళవారం మార్కెట్ చైర్మన్ గా ఎంపికైన నరకుడు వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం పాలకవర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం నేడు మధ్యాహ్నం 3 గంటల సమయానికి ప్రారంభం కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు వర్ధన్నపేట, రాయపర్తి ఐనవోలు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# విద్యార్థులకు వరి పంటలపై క్షేత్ర ప్రదర్శన



చెన్నారావుపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ విద్యార్థులకు వరి పంటలపై క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాలలో 8వ, తరగతి చదువుతున్న విద్యార్థుల జీవశాస్త్రం పాఠ్యాంశంలో భాగంగా వరి పంటలో సిలింద్రియాలు, బ్యాక్టీరియాల ఉత్పత్తి, వరి తెగులు ఎలా సోకుతాయి, తదితర అంశాలను ఉపాధ్యాయురాలు కేతిడి గౌతమి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి, పిఈటి పొన్నం రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమాగ్రవంతంగా కొనసాగుతున్న సర్వే...



వర్ధన్నపేట, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం సజావుగా సాగుతుందని గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఫణీంద్ర తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి హుస్సేన్, సిబ్బందితో కలిసి సర్వేను సమాగ్రవంతంగా కొనసాగిస్తున్నారు. సర్వేకు గ్రామస్తులంతా సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది నిబంధనల ప్రకారం పనిచేస్తున్నారని వివరించారు. సదానందం, కొర్ర. రాజు, డి. ఉపేందర్, పరిపూర్ణాచారి, రేణుక, రాణి, సుజాత, సుధా, స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతాం

## : రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ









**వరంగల్ బ్యూరో, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త):** లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు.

మంగళవారం నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ, సంబంధిత శాఖల అధికారులతో కలసి వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్ లను పరిశీలించి, రైతులు, వ్యాపారులు, విక్రయదారులతో కలియతిరుగుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తాను శాసన సభ్యులుగా ఉన్నప్పుడు నిరుపేదలైన అర్హులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మాడల్ మార్కెట్ కు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. గత రాజకీయ నాయకుల ప్రాబల్యంతో అనర్హులు బినామీ పేర్ల మీద దుకాణాలు కేటాయించుకొని, విక్రయదారుల నుండి డబ్బులు వసూలు చేసుకుంటూ, దందా నిర్వహిస్తున్నారని తెలిపారు. దుకాణాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, అర్హులకు అన్యాయం జరిగిందని, ప్రత్యేకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసి, విచారణ నిర్వహించి, అనర్హులను ఖచ్చితంగా తొలగించి లైసెన్స్ ఉన్న వారు, నిజమైన అర్హులకు మాత్రమే పారదర్శకంగా దుకాణాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని కూరగాయల మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కన్సల్టెన్సీ ద్వారా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించాలని, అందులో పార్కింగ్, వర్మీ కంపోస్ట్, సోలార్ ఎనర్జీ, అంతర్గత రహదారులు, డ్రైనేజ్, పార్కింగ్, వాహనాల రాకపోకలకు వేర్వేరు మార్గాలు ఉండేలా చూడాలన్నారు. వర్షాకాలంలో కొనుగోలుదారులు, విక్రయెతలకు తడవకుండా, ఇబ్బందులు కలగకుండా, పెద్ద షెడ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికంగా ఉన్న దుకాణ అద్దెలు తగ్గించాలని, మంత్రికి విక్రయదారులు విజ్ఞప్తి చేయగా వెంటనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును చరవాణిలో సంప్రదించి, అద్దెలు తగ్గించాలని కోరగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సుముఖత వ్యక్తం చేస్తూ, ప్రతిపాదనలు పంపాల్సిందిగా మంత్రి సురేఖను కోరారు. ప్రస్తుతం నిర్మాణం కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్, వెజ్ మార్కెట్ లో కూరగాయలు. పూల, పండ్ల మార్కెట్ కొరకు వినియోగించు కుంటామని, నాన్ వెజ్ మార్కెట్ కొరకు సమీపంలోని స్థలంలో ఏర్పాటుకు



చర్యలు తీసుకుంటామన్నారు. పురాతన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మార్కెట్లో ఉన్న క్లాక్ టవర్, కార్యాలయ భవనాన్ని తొలగించడం జరగదని చెప్పారు. మార్కెట్లో నిర్మిస్తున్న కొత్త భవనాన్ని ఫంక్షన్ హాల్ గా వినియోగించు కోవాలన్నారు. మర్రిచెట్టు వద్ద ఉన్న స్థలంలో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, విఘ్నేశ్వరుడి, మైసమ్మ తల్లి దేవాలయాల ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కొనుగోలుదారుల వాహనాలను మార్కెట్లోకి అనుమతించకూడదన్నారు. అవుట్సోర్సింగ్ ద్వారా మార్కెట్ లో పారిశుద్ధ్యకార్మికులను, వాచ్మేన్ లను నియమించుటకు చర్యలు తీసుకొంటామని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వెండింగ్ మిషన్ ని ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.

### నగర మేయర్ గుండు సుధారాణి

మార్కెట్ దారుల, వ్యాపారుల సమస్యలను పరిష్కరించుటకు విచ్చేసిన మంత్రి కొండ సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి కోరిన విధంగా జిడబ్ల్యు ఎంసీ ద్వారా 30 లక్షల రూపాయల వ్యయంతో షెడ్డుని ఏర్పాటు చేస్తామని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీపురంలో 24 కోట్ల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనుల మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో మంత్రి పరిశీలించి, అదేవిధంగా ఆధునిక విధానాలు హంగులతో నిర్మిస్తున్న వరంగల్ టిజిఆర్ టిసి బస్ స్టేషన్ పనులను పరిశీలించి, పురోగతిని అధికారులు అడిగి తెలుసుకోని, ఆయా పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం శివనగర్ లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, నూతన కమ్యూనిటీ హాల్ ఏర్పాటు పనులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతాకుల అనిల్, ఇంచార్జ్అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజిరెడ్డి, ఛాంబర్ ఆర్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ కార్యదర్శి నిర్మల, రెవెన్యూ మార్కెటింగ్ జి డబ్ల్యు ఎం సి పోలీస్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో అనేక విజయాలు సాధించాలి

- లక్ష్యాలను చేరుకోవాలని ప్రయత్నాలు చేస్తుంటారు
- కలల్ని సాకారం చేసుకోవాలనే పట్టుదలతో యువ పారిశ్రామికవేత్త




ఎన్నో సవాళ్లను ఛేదించుకుంటూ విజయపథంలో స్ఫూర్తిగా నిలిచిన **పడిదల నవీన్ కుమార్**



## యంగ్ ఎంటర్ ప్రెన్యువర్‌మెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న నవీన్ కుమార్

వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండలంలోని ముత్తోజీపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నవీన్ కుమార్ వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో స్థిరపడి హనుమకొండ జిల్లా కేంద్రంలోని శిశు మందిర్ లో పదవ తరగతి వరకు చదివి, ఆదిలాబాద్ జిల్లాలో పాలిటెక్నిక్ చదివి మెకానికల్ విభాగంలో పట్టా సాధించాడు. యువ పారిశ్రామికవేత్తగా పడిదల నవీన్ కుమార్ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటూ విజయాలను కైవసం చేసుకున్న తనకు ఇటీవలే అంతర్జాతీయ స్థాయిలో యువ పారిశ్రామికవేత్తగా అవార్డు దక్కింది. మలేషియా దేశంలో తెలంగాణ అసోసియేషన్ 10వ, వార్షికోత్సవాలు ఇటీవలే జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మలేషియా ప్రధాని చీఫ్ అడ్వైజర్ డాటో రొమాలి ఇసాక్ చేతుల మీదుగా యంగ్ ఎంటర్ ప్రెన్యువర్ మెన్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్నారు.

**వరంగల్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త):** జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలనే లక్ష్యంతో ఎంతోమంది అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంటారు. లక్ష్యాన్ని ఛేదించే దిశగా ప్రయత్నం చేయడంతో పాటు కన్న కలల్ని నిజం చేసుకోవాలనే పట్టుదలతో యువ పారిశ్రమికవేత్తగా ఎదిగి యువతకు స్ఫూర్తిగా పడిదల నవీన్ కుమార్ నిలిచారు. పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి, సాధారణ ఉద్యోగిగా ఓ కంపెనీలో చేరిన నవీన్ కుమార్ తన కలలని సాకారం చేసుకోవాలనే ధృఢ సంకల్పంతో తన గురువు సలహాలు, స్నేహితుల ప్రోత్సాహంతో సివిల్ ఇంటిరియర్ లో మంచి పట్టున్న నవీన్ కుమార్ పి హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ స్థాపించి, సివిల్ ఇంటిరియర్ రంగంలో అడుగుపెట్టాడు. ఓ సాధారణ ఉద్యోగిగా తను ఆగిపోకుండా తనకంటూ ఓ ప్రత్యేకత ఉండాలని, పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే, ఆలోచనతో సాధారణ ఉద్యోగి నుండి కంపెనీ స్థాపించే వరకు యువ కెరటం నవీన్ కుమార్ నిలిచారు. పట్టుదలను నమ్ముకొని, పెట్టుబడిగా మలుచుకొని నూతన ఆలోచనలతో పారిశ్రామిక రంగంలో విజయాలు సాధిస్తున్నారు.

### ఉపాధి అవకాశాలు కల్పించాలనే ధ్యేయం

ఒక సాధారణ పేద కుటుంబానికి చెందిన పడిదల నవీన్ కుమార్ ఉన్నతమైన ఆలోచనలతో వందలాది మందికి ఉపాధి అవకాశాల కల్పనే ధ్యేయంగా కంపెనీని స్థాపించారు. కంపెనీ స్థాపించడం మాత్రమే కాకుండా కంపెనీ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వారిని వృత్తిలో నైపుణ్యత సాధించే విధంగా తీర్చిదిద్దుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

### పట్టుదలతో ఉంటే ఏదైనా సాధ్యమే

పాలిటెక్నిక్ విద్యను అభ్యసించిన నవీన్ కుమార్ హైదరాబాద్ లోని విప్రో కంపెనీలో ఇంజనీర్ గా చేరి తన వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నైపుణ్యతను ప్రదర్శిస్తూ అంచెలంచెలుగా ఎదిగారు. తను చేసే పనిలో ఎన్నో ప్రశంసలు అందుకొని 2012 నుండి 2016 వరకు విప్రో కంపెనీలో పనిచేసి ఆ తర్వాత తానే స్వయంగా కంపెనీని స్థాపించి, పట్టుదలతో ఏదైనా సాధించగలమని నిరూపించాడు.

### దేశ వ్యాప్తంగా పి హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సేవలు

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ గచ్చిబౌలిలో నవీన్ కుమార్ స్థాపించిన హెచ్ ఎస్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అద్భుతమైన ఫలితాలను పొంది, కార్మికులు, ఉద్యోగులతో దేశ వ్యాప్తంగా సివిల్ ఇంటిరియర్ కాంట్రాక్టులు సాధించింది. బిజినెస్ రంగంలో అగ్రగామిగా ఉన్న విప్రో, మైక్రో సాఫ్ట్, టెక్ మహేంద్ర, మహేంద్ర యూనివర్సిటీ, యూనిసెఫ్, సయంట్ వంటి కంపెనీలు నవీన్ కుమార్ కు క్లైంట్స్ గా ఉన్నాయి. విజయానికి మంత్రం కష్టం పట్టుదలేనని నమ్మిన నవీన్ కుమార్ భవిష్యత్తులో భారతదేశం మొత్తం తన కంపెనీ సేవలు విస్తరించేలా లక్ష్యాన్ని ఏర్పరుచుకున్నారు.



పడిదల నవీన్ కుమార్

# పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

**యువత ఈ సవాల్ ను స్వీకరించాలి - కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు**



హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త): పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

**పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం - ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్, నవంబర్ 12,(జర్నలిస్ట్ వార్త)౯ ): రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పు తున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

